కవర్ స్టోరీ

# రావయ్యా.. అయోధ్య రామయ్య!



బాలరాముడి పాలబుగ్గలు ముద్దాడిన సౌభాగ్యనగరి అయోధ్య. కౌసల్య తనయుడి కౌశలాన్ని తొట్టతొలిగా చూసి పొంగింది అయోధ్య. చందమామను అద్దంలో చూస్తూ పాలబువ్వ తింటున్న రామచంద్రుడిని కండ్లప్పగించి చూసింది అయోధ్య. అంతేనా, బుడిబుడి అడుగుల రాముడి పాదముద్రలు మోసి పరవశించింది. వడివడి పరుగుల రాముడి వాయువేగానికి ఊగిపోయింది. మర్యాదకు మన్ననిచ్చే దశరథ రాముణ్ని చూసి గర్వించింది. సీతమ్మ తోడుగా వచ్చిన కల్యాణరాముడికి దిష్టి తీసింది. తండ్రిమాటకై కానలకేగిన రాఘవుణ్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించింది. లోక కంటకుడైన దశకంఠుడిని మట్టుపెట్టి వచ్చిన కోదండపాణికి హారతి పట్టింది. సహస్ర నామాల వాడిని శతవిధాలా కీర్తించే భాగ్యం దక్కించుకున్న అయోధ్య మరోసారి మురిసిపోతున్నది. భవ్యమందిరంలో బాలరాముడి దివ్యమూర్తి ప్రతిష్ఠతో... జగదానంద కారకుడికి శుభ స్వాగతం పలుకుతున్నది అయోధ్య.

... కణ్వస